RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దినపత్రిక

NAVATARAM TELUGU DAILY

ఎడిటర్: శిరిగిరి వరదరాజు

పబ్లిష్: రాజమహేంద్రవరం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి సంపుటి:11 సంచిక: 33 బుధవారం, 11-02-2026 పేజీలు:4 వెల:1.00

## కేంద్ర సహకారంతో వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళతాం: ఢిల్లీలో సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంగళవారం సమావేశమయ్యారు. ఈ భేటీ చాలా ఫలప్రదంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. “దేశ వ్యవసాయ జీడీపీలో ఆంధ్రప్రదేశ్ వాటా 9.9 శాతంగా ఉంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రమంత్రి సలహాలు, సూచనలు కోరాను. మా విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక యాక్షన్ ప్లాన్, వాల్యూ-ఎడిషన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని శివ రాజ్ సింగ్ తన శాఖ అధికారు లను ఆదేశించారు” అని వెల్ల డించారు. త్వరలో కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలోనే అన్ని శాఖల మంత్రులతో సమావేశమవుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా దాదాపు 10 శాతం ఉందని ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం హార్టికల్చర్ హబ్‌గా ఎదుగుతోందని, బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలను వేగంగా అమలు చేస్తోందని కొనియాడారు. ఈ భేటీపై సీఎంవో కూడా ప్రకటన చేసింది. అందులో పేర్కొన్న మేరకు... రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో చర్చించారు. సేంద్రీయ సాగుపై ప్రత్యేక దృష్టి సారించామని, 2024-25 సంవత్సరంలో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని చంద్రబాబు ఆయనకు తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించినందున ౹ావీ-౹ా=ూచీూవీ ప్రోత్సాహకాలను ఇవ్వాలని కోరారు. కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ. 200 కోట్ల మేర సాయం చేయాలని, కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్దతులపై ట్రైనింగ్, నర్సరీల విస్తరణకు సహకరించాలని అన్నారు. పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం పెండింగ్ లో ఉన్న రూ.695 కోట్లు విడుదల చేయాలని, ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపూరి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్ల సాయాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉన్నందున ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు.



## మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రోరైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్ర ప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.




## చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారన్న ఉండవల్లి

### చంద్రబాబుపై విమర్శలు

రాజమండ్రి: రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కలిశారు. ఉండవల్లితో పాటు మాజీ మంత్రి కన్నబాబు కూడా అంబటితో ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో ఉండవల్లి మాట్లాడుతూ... అంబటి రాంబాబు 1989లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసినప్పటి నుంచి తనకు పరిచయమని చెప్పారు. ఆ వ్యక్తిగత పరిచయంతోనే అంబటిని కలిసేందుకు ములాఖత్ కు వచ్చానని తెలిపారు. రాజకీయాల్లో చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారని... తిట్టిన వాళ్లని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపిస్తూ, కొట్టిన వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని అన్నారు. ఈ రకమైన సంప్రదాయం మంచిది కాదని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై ఉండవల్లి మాట్లాడుతూ... తిరుమల నెయ్యిలో కొవ్వు పదార్థాలు చాలా తక్కువని సిట్ నివేదికలో ఉందని, చాలా తక్కువ అంటే లేనట్టేనని.. కానీ, చంద్రబాబు పదేపదే జంతువుల కొవ్వు అని మాట్లాడుతున్నారని విమర్శించారు. టాయిలెట్స్ కడిగే లిక్విడ్ కూడా ఉందని అంటున్నారని... పవిత్రమైన తిరుమల లడ్డూ గురించి అలా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బీజేపీ వాళ్లు కూడా చంద్రబాబులా మాట్లాడటం లేదని... ఈ విషయంపై చంద్రబాబు పునరాలోచించుకోవాలని సూచించారు.

## గాండ్ల తెలుక కార్పొరేషన్ సాధన దిశగా అడుగులు

- జనాభా దామాషా పద్ధతులు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలి
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలి
- దేవాలయాల పాలక మండలిలో చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో అవకాశం కల్పించాలి
- మర గానుగులు నడిపే వారికి 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రాయితీ ఇవ్వాలి
- గాండ్ల తెలికులలో సామాజిక-రాజకీయ చైతన్య తీసుకురావడమే లక్ష్యం
- తిరుపతిలో జరిగే అఖిల గాండ్ల, తెలుకల సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సదస్సులో దశ దిశ నిర్దేశం
- అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసుల సుబ్బారావు




నవతరం, విజయవాడ

సాంప్రదాయ కులవృత్తులలో భాగమైన గాండ్ల, తెలికుల సామాజిక వర్గం రాష్ట్రంలో అత్యంత వెనకబడిన బలహీనవర్గాల కులాలలో ఒకటని, సమాజంలో స్వాతంత్ర ఫలాలు అందరితోపాటు న్యాయంగా పొందే క్రమంలో గాండ్ల తెలుకలి సంక్షేమ రాష్ట్ర కార్పోరేషన్ సాధన తమ లక్ష్యమని ప్రముఖ పారిశ్రామికవేత్త, అఖిల గాండ్ల తెలుకలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసుల సుబ్బారావు అన్నారు. శనివారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంప్రదాయ కులవృత్తి అయిన గానుగుల నుంచి నూనె ఉత్పత్తి తయారు చేసే గాండ్ల, తెలికుల సామాజిక వర్గానికి ఒకప్పుడు సమాజంలో అన్ని వర్గాల నుంచి ఆదరణ ఉండేదని, 1965 తర్వాత మార్వాడీలు రోటరీ గానుగలు దించి, వారే స్వయంగా నూనె వ్యాపారం ఉత్పత్తులు చేయడంతో, వారితో పోటీ పడలేక సాంప్రదాయ గానుగ వృత్తి కలిగిన గాండ్ల తెలుకల సామాజిక వర్గం ఉపాధి కోల్పోయి, తగిన ప్రత్యామ్నయం లేక గానుగు వృత్తికి దూరమై, బ్రతుకుతెరువు కోసం ఇతర రంగాలకు వలసలు పోయిన పరిస్థితి రావడంతో, సామాజికంగా బడుగు, బలహీన వర్గాల జాబితాలో ముద్ర పడిపోయామని గ్రోసుల సుబ్బారావు. ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ, రాజ్యాంగం ప్రసాదించిన సామాజిక ఫలాలు గాండ్ల తెలికుల సామాజిక వర్గం అందుకోలేకపోతున్నారని, అందుకు ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో గానుగ నుంచి నూనె ఉత్పత్తి చేసే వృత్తి చేపట్టిన వారంతా సమాజంలో సామాజికంగా, రాజకీయంగా, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులుగా ఎదిగినవారు ఉన్నారని, అందులో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోపాటు పార్లమెంటులో అనేకమంది ఎంపీలు, కొన్ని రాష్ట్రాలలో శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అలాగే పోలీస్ శాఖలో కర్ణాటక రాష్ట్రం చెందిన సజ్జనార్ హైదరాబాదులో అత్యున్నతమైన పోలీసు అధికారిగా సేవలు అందిస్తున్నారని, గతంలో తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు అందించిన పన్నీర్ సెల్వం కూడా గాండ్ల తెలికుల సామాజిక వర్గానికి చెందిన వారేనని సుబ్బారావు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకప్పుడు గాండ్ల తెలికుల సామాజిక వర్గానికి చెందినవారు శాసన సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా ప్రాతినిధ్యం వహించారని, ప్రస్తుతం తమ సామాజిక వర్గానికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించకపోవడం ఆయా. పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యమే నన్నారు. రాష్ట్ర జనాభాలో ఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్న గాని, ఆయా రాజకీయ పార్టీలను ప్రభావితం చేయగల సత్తా కలిగిన గాండ్ల తెలుకుల సామాజిక వర్గం తమ హక్కుల సాధనకు మరియు సమస్యల పరిష్కారానికి తన తండ్రి గ్రోసు గోపాలయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అఖిల గాండ్ల తెలుకల సంక్షేమ సంఘం స్థాపించారని ఆయన చెప్పారు. నాటినుండి తమ సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూ, వివిధ ప్రభుత్వాలు పై ఒత్తిడి తెస్తూ , కొన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఒకపక్క సమస్యలపై పోరాటం చేస్తూ.. మరో పక్క అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్యత కార్యక్రమాలు, జిల్లా కమిటీల సమావేశాలు నిర్వహించడమే కాక కులస్తుల మధ్య సత్సంబంధాలు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విచార రంగంలో ఒక ప్రతిభ కనబరిచిన సామాజిక వర్గ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేయడం, ఆత్మీయ సదస్సులు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు.



ప్రస్తుత ప్రభుత్వ పాలకుల దృష్టికి గాండ్ల తెలుకల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలైనా , మర గానుగుల ద్వారా నూనె తయారు చేసే గాండ్ల వారికి సుమారు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందించాలని, అదేవిధంగా అన్ని దేవాలయాలలో నూనె సరఫరా చేసే కాంట్రాక్టు తమ సామాజి వర్గానికి ఇవ్వాలనిఆయన కోరారు. అలాగే ప్రముఖ దేవాలయాల లో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు, పాలక మండలి సభ్యులుగా ప్రభుత్వం నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు జనాభా దామాషా పద్ధతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రాజ్యాధికారంలో భాగస్వామ్యం పొందే విధంగా ఆయా అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు గాండ్ల తెలుకలి సామాజి వర్గానికి తగు అవకాశాలు కల్పించాలని గ్రోసు సుబ్బారావు కోరారు. సామాజికంగా తమ సామాజిక వర్గం రాజకీయ చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాండ్ల తెలికుల హక్కుల సాధుని తమ ఎజెండా అని హక్కులు సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతామని, అందులో భాగంగా రేపు ఆదివారం తిరుపతి లో గల తిరుచానూరు లో పద్మావతి కన్వెన్షన్ హాల్ లో అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం కార్యనిర్వహకవర్గ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తమ సామాజిక వర్గ ప్రధాన సమస్యలతో పాటు గాండ్ల తెలికుల సంక్షేమ రాష్ట్ర కార్పోరేషన్ సాధనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీపై స్పష్టం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి సామాజిక వర్గ పలు సమస్యల పరిష్కారానికి తగు కార్యాచరణ( డిక్లరేషన్) పై నిర్దేశించిన ఎజెండాపై చర్చించిన తర్వాత, కార్యవర్గం చేసిన తీర్మానంపై దిశ దశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సమావేశంలో “ ఆదర్శ ఉమ్మడి కుటుంబం” అనే బిరుదుతో కొన్ని కుటుంబాలను సత్కరించడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగా విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం చేయడం జరుగుతుందన్నారు. గాండ్ల తెలికుల ఆత్మీయ సంగమం పేరిట జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌని వారి శ్రీనివాసులు, విశిష్ట అతిథులుగా తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఆర్. పన్నీర్ సెల్వం, తిరుపతి శాసనసభ్యులు ఆర్. శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు, భాను ప్రకాష్ పాల్గొనున్నారని, ఈ సమావేశం గాండ్ల తెలుకలి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు వంజవాకం గురు దశరథన్, కార్యదర్శి బండారు శ్రీనివాసులు నేతృత్వంలో జరుగుతుందని, ఆహ్వానితులంతా తప్పనిసరిగా హాజరుకావాలని గ్రోసు సుబ్బారావు స్పష్టం చేశారు.



# నరుడే ఈనాడు వానరుడైనాడు..!

మంచిని మరిచి
వంచన నేర్చి
ధనమే పెరిగి
గుణమే తరిగి
నరుడే ఈనాడు
వానరుడైనాడు...
వానరజాతికి
వారసుడైనాడు
అంటూ వాపోయాడు
ఓ సినీ గేయ రచయిత...

నిన్న గొడుగై
నేడు పిడుగై
నిన్న తేనెటీగై
నేడు విషసర్పమై
నరుడే ఈనాడు
నమ్మశక్యం కాకున్నాడు...

ఊసరవెల్లిలా
రంగులు మారుస్తూ
నరుడే ఈనాడు
నవ్వుల పాలౌతున్నాడు...

నటన నేర్చి
నటచక్రవర్తిలా
నరుడే ఈనాడు
నాట్యమాడుతున్నాడు...

నమ్మిన వారిని
నట్టేట ముంచుతూ
నరుడే ఈనాడు
నయవంచకుడౌతున్నాడు...



రచన:
కవి రత్న
సాహిత్య ధీర
**సహస్ర కవి భూషణ్**
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్
హైదరాబాద్
చరవాణి
9110784502

# భూజాత వెతల కత!



అంతటి రామయ్యకు ఒక్కసారే
వనవాసం..
కానీ తల్లి సీతమ్మ...
విడిచి వైకుంఠవాసం
పుట్టి బుద్దెరుగక ముందే భూమిలో
మందసవాసం..
అత్తింటివాసం మధురిమలు
పూర్తిగా ఆస్వాదించక
మునుపే అరణ్యవాసం..
అక్కడా భర్తతో హాయిగా
ఉండకుండా
అశోకవనవాసం..
అది ముగిసే నాటికి అకస్మాత్తుగా
అగ్నిప్రవేశం..
ఆ కష్టాలు దాటి
కొన్నాళ్ళు రాణివాసం..
అంతలోనే చాకలి నిందతో
మళ్లీ అరణ్యవాసం..
అటు నుంచి వాల్మీకి
ఆశ్రమ నివాసం..
అలా జీవితం మొత్తం
కష్టాలతోనే సహవాసం..
చివరకు ప్రాణసమానుడైన
పతి రామయ్య
బిడ్డలు లవకుశులను విడిచి
తల్లి భూగర్భమే ఆవాసం..!

జానకి జయంతి సందర్భంగా
సాధ్వీలలామకు
శతసహస్ర నమస్సులతో..

**సురేష్ కుమార్ ఎలిశెట్టి**
9948546286
7995667286
నవతరం, విజయనగరం

# ఆ గళం సుమంగళం..!

ఒకటా.. రెండా..
వేలాది పాటలు..
పరవశించిపోయిన తరాలు..
కోట్లాది హృదయాలు..
ప్రతి మనిషి జ్ఞాపకంలో
ఆయన పాట..



ఏ వయసు వారికి
ఆ అనుభూతి..
బాల్యమా..
యవ్వనమా.. కౌమారమా..
వార్ధక్యమా.. జీవితంలోని
అన్ని దశలకు
అన్ని రకాల పాటలు..
ప్రేమా.. విషాదమా..
ఆవేశమా..రౌద్రమా.. సరదానా..
సంతోషమా..
ఎప్పుడు ఏదడిగినా చిటికెలో తీసి
ఇచ్చేస్తుందా స్వరపేటిక..
అసలు పాటకు
ఘంటసాలే పీఠిక...!

భక్తి గీతాలు రసరమ్యాలు..
ఒకనాడు ప్రతి సినిమా
మాస్టారి పాటతోనే మొదలు
నమో వెంకటేశ..
నమో తిరుమలేశ...

శివశంకరీ శివానందలహరి
అయిదు గొంతులతో
పాడితే శిల కరిగింది..
అభిమాని గుండె పొంగింది..!

ఏడుకొండలవాడా
ఎక్కడున్నావయ్యా..
ఎన్ని మెట్లెక్కినా
కానారావేమయ్యా..
ఇలా పిలిస్తే
దిగిరాడా వెంకన్న..!

గుడిలో నీ పాటే..
గుడిసెలో నీ గీతమే..
మా గుండె గుడిలో
నీ గళమే...
నువ్వు మా హృదయాలలో నింపిన
జాలమే..
మా బ్రతుకులో
నీ పాటలు కలకాలమే..!

సంగీతమే నీ ప్రపంచం..
వినిపించే పాటల వెనక
ఎంత సాధన..
ఇంకెంత శోధన..
నిదురలో.. మెలకువలో
నీ గొంతు కువకువ..
నీ పాట మెళకువ..
సంగీత ప్రపంచానికి
నీ స్వరమే వేకువ..!

నీ పాట..
నేల నలు చెరగులా
అదే ప్రతిధ్వని..
అన్ని చోట్లా నువ్వున్నావు..
ఎక్కడ విన్నా
నీ గొంతే..
నువ్వుంటావు..
నేనున్నంత కాలం
నా గుండెలో..
నా తర్వాత
నా బిడ్డ గొంతులో..
సినిమా ఉన్నంత కాలం
ప్రతి పాటలో..సంగీతమనే
ఒక పాఠంలో..
ప్రతి పుటలో..!
కిట్టయ్య భగవద్గీత
నీ గళంలో
సుమంగళంగా..
నేడు నీ గంభీరగాత్రం..
మా జీవితాల్లో చైత్రం..
అదెంత చిత్రం..!
నీ పాట..
తేటతేట తెలుగులా..
తెల్లవారి వెలుగులా..
చిన్నప్పటి నుంచి నాతోనే..
ప్రతి వయసులో..
ప్రతి శ్రుతిలో..
నేను పాడే
అపశ్రుతిలో..
నిరంతరం నా స్మృతిలో..!
మహాగాయకుడు
ఘంటసాల వర్ధంతి
సందర్భంగా..
ఇది నా నివాళి..

**ఎలిశెట్టి సురేష్ కుమార్**
9948546286
7995666286
నవతరం, విజయనగరం

# వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 10, ఆంధ్రపథం న్యూస్:**
వీధి కుక్కలు పెరగకుండా చేపడు తున్న చర్యలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలి పారు. మంగళవారం సాయంత్రం స్థానిక 82 వార్డు, సుశీకరమెట్ట జం క్షన్‌లో గల యానిమల్ బర్త్ సెం టర్(ABC)లో కుక్కలకు చేస్తున్న స్టెరిలైజేషన్ ప్రక్రియను జిల్లా కలె క్టర్ పరిశీలించారు. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, వాటికి కల్పిస్తున్న వసతి, అందిస్తున్న ఆహారం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి, పశుసంవర్ధక శాఖ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు మార్కెట్ భరోసా కల్పించాలి

విజయనగరం, **ఫిబ్రవరి 10, ఆంధ్రపథం న్యూస్:**
రైతులకు మార్కెట్ సదుపాయం ఉందన్న భరోసా కల్పించిన్నప్పుడే ఉద్యానమిషన్ విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. దీనికోసం పట్టణాల్లో కూరగాయలను విక్రయించేందుకు అవుట్లెట్స్ ఏర్పాటు చేయాలని, ఆ తర్వాత దశలో విశాఖపట్నం కు పంపించి విక్రయించే విధంగా ప్రణాళికను రూపొందించాలని సూచించారు. తాము పండించే పంటలకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందన్న ధీమా వచ్చినప్పుడే, పంటలు మార్చి ఉద్యాన సాగుకు ముందుకు వస్తారని చెప్పారు. దీనికోసం రైతు దగ్గర ధర, మార్కెట్ ధరలను అధ్యయనం చేయాలని సూచించారు. ఉద్యాన మిషన్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సాయంత్రం సమీక్షించారు. ఉద్యాన మిషన్ కింద జిల్లాలో ఈ ఏడాది పదివేల ఎకరాల్లో అదనంగా ఉద్యాన పంటలను సాగు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాస పాణి, వ్యవసాయ శాఖ జెడి వీటి రామారావు, ఉద్యాన శాఖ డిడి చిట్టిబాబు మాట్లాడుతూ ఉద్యాన మిషన్ లో భాగంగా చేపట్టిన తమ శాఖపరమైన కార్యక్రమాలను వివరించారు.

# ఘనంగా పరదేశీమాంబ అమ్మవారి పండుగ

**నవతరం, పరవాడ**
పరవాడ గ్రామంలో పరదేశీమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పండుగ మహోత్సవ సందర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయం కి విచ్చేసిన సందర్భంగా పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ



కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్లా కనకారావు, మాజీ సర్పంచ్ పైల అప్పారావు, పైల రామచంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి పైల రాధ కృష్ణ, పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు వర్రీ హరి, పైల సురేష్, పైల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ మురికినీరుతో ప్రయాణికులకు ఇబ్బందులు...

**నవతరం, ఆనందపురం**
ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూని యర్ కాలేజీలో హాస్టల్ సౌకర్యం కూడా ఉండడంతో హాస్టల్లో వాడ కపునీరు జాతీయ రహదారి కాలువకు కలపడం జరిగింది.



జాతీయ రహదారి కాలువ నీరు వెళ్లే మార్గం సరిగా లేక కాలేజీ నీరు జాతీయ రహదారి అనుబంధ రహదారిపై నిల్వ ఉండడం జరు గుతుంది. దాని వలన అనుబంధ రహదారిపై తగరపువలస నుంచి ఆనందపురం వైపు వస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కోవడంతోపాటు ట్రాఫిక్ అంతరాయం కూడా కలుగుతుంది. ఈ సమస్యపై గతంలో పలువురు అధికారుల దృష్టిలో పెట్టినప్పటికీ చర్యలు నామమాత్రంగా తీసుకోవడం జరుగు తుందని కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజల నుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య మరలా తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు

# పరదేశమంబ పండగకు ఎమ్మెల్యే రమేష్‌బాబును ఆహ్వానించిన జనసేన ఉపాధ్యక్షుడు వర్రీ

**నవతరం, పరవాడ**



పరవాడ మండలం, తానం గ్రామంలో ఈనెల 24వ తేదీన అంగరంగ వైభవంగా జరగబోవు శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మ వారి పండగ మహోత్సవం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ జనసేనా పార్టీ అధ్యక్షులుపెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని ఆయన స్వగృహం నందు పరవాడ మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వర్రీ పరదేశి నాయుడు మరియు ఆయన బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది.

# శ్రీ పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణబాబు

**నవతరం, గోపాలపట్నం**
శ్రీ పైడిమాంబ అమ్మవారి ప్రధాన పండగ మహోత్సవంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పి.గణబాబు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి దర్శించుకు న్నారు. ఆలయ ఈవో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.



# ముసురుమిల్లి గ్రామ సచివాలయంలో ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ విహెచ్‌యస్‌యస్‌యన్‌సి కార్యక్రమం

**నవతరం, రంపచోడవరం**




పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి సచి వాలయంలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య మరియు పోషకా హర కమిటీ (విహెచ్‌యస్‌యస్ యన్‌సి) కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామాలలో ఆరోగ్య గ్రామాలగా తీరించిద్దిదెలా ఈ కమిటీ ఉండలని ముఖ్యంగా ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తికి వారి ఆరోగ్యం పట్టల పరిసరాల పరిశుభ్రత పట్టల అవగాహనా కలిపించాలని, డ్రై ఫ్రైడే కార్యక్రమం చేసేటప్పుడు పంచాయతి వారికీ హెల్త్ సిబ్బంది కలిసించేసాల చూసుకోవాళ్ళని, ప్రతి అంగన్వాడీ పిల్లలకు పౌష్టహారం అందేలా వారి పట్టల జాగ్రత వహించాలని ప్రతి నెల ఈ కమిటీ ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని వైద్య, విద్య, అంగన్వాడీ, కిషోర బాల బాలికల, డ్రాప్ ఔట్స్, పోషకహార తదితరులు అంశాలపై చర్చుకోవాలని తెలిపారు పంచాయతిలో గ్రామంలో ఒక హెల్త్ సబ్ సెంటర్ మంజూరైనది దానిని అతి త్వరలేనే మొదలుపెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబెర్స్, పిసా ఉప అధ్యక్షులు ఈక నాగేశ్వరరావు, పంచాయతి కార్యదర్శి రాంబాబు, ఆరోగ్యశాఖ అధికారి నానిబాబు, ఎంఎల్‌హెచ్ పి.ప్రవళిక, బొబ్బా శేఖర్, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.

# పద్మనాభం మండలంలో ప్రభుత్వభూములపై జాయింట్ కలెక్టర్ విద్యాధరి పరిశీలన

**నవతరం, పద్మనాభం**



పద్మనాభం మండలంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి ప్రభుత్వ భూములపై విస్తృతంగా పరిశీలన చేపట్టారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో సర్వే నెంబర్-1లో ఉన్న ప్రభుత్వ భూములను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే మండలంలోని మరో రెండు మూడు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలోని రికార్డు రూమును తనిఖీ చేసి, భూములకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలిం చారు. అనంతరం మండల తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ సంగీత్ మాధుర్, మండల తహసీల్దార్ కె.ఆనందరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డి.శ్యామల, మండల సర్వేయర్ డి.రామ కృష్ణ, వీఆర్‌వోలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం అవేర్నెస్ నిర్వహించిన తుని టౌన్ పోలీసులు

**నవతరం, తుని**





కాకినాడ జిల్లా ఎస్పీ గారైన జి.బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం సబ్ డివిజన్ డిఎస్పి డి.శ్రీహరి రాజు పర్యవేక్షణలో గర్ల్స్ హైస్కూల్ నందు ఉమెన్ అవేర్నెస్ మరియు యాంటీ డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం నిర్వహించిన తుని టౌన్ పోలీసులు ఈ రోజు తుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గర్ల్స్ హైస్కూల్ నందు వుమన్ అవేర్నెస్ మరియు యాంటీ డ్రగ్స్ అనగా గంజాయి వాడటం వలన జరిగే అనర్థాలు కొరకు వారి నుండి ఏ విధంగా రక్షణ పొందాలి అనే విషయాలు తెలియజేస్తూ మరియు విద్యార్థుల్లో మనోధైర్యం కల్పిస్తూ ఉమెన్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడమైనది.

# ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అంగన్వాడి మహిళల సమస్యలపై వినతి పత్రం

**నవతరం, ఆనందపురం**



ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) భీమిలి ప్రాజెక్ట్ నాయకులు భీమిలి శాసనసభలు గంటా శ్రీనివాసరావును ఎంవిపిలో ఉన్న తన నివాసంలో కలిసి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై వినతపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు కనీస వేతనాలు అమలు చేయాలని, గ్రాడ్యూటీ ఇవ్వాలని కోరారు. తమ న్యాయ మైన డిమాండ్లను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వినతి పత్రంలో కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్.శ్రీదేవి, అధ్యక్షులు కె.పద్మావతి, సెక్టార్ లీడర్లు కోమలి, విజయ, దేవి తదితరులు ఉన్నారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Krathi Publications, D.No.18-11-12/1, Krishna Nagar, ward-39, **RAJAHMUNDRY**, EAST GODAWARI DIST. ANDHRA PRADESH STATE - 533 101, **Published at :** Kranthi Publications, D.No. : 18-11-12/1, Krishna Nagar Ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST, ANDHRA PRADESH STATE - 533101, Editor : SIRIGIRI VARADARAJU, Email: navataramraju@gmail.com, Cell : 9959007255